బీఆర్ఎస్ వెంటే మేమంతా ..

ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకుల తీర్మానం

కేశంపేటలో బీఆర్ఎస్ పార్టీ సమావేశం

కేశంపేట, అక్టోబర్ 20: షాద్‌నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ వెంటే తామంతా ఉంటామని కేశంపేట మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ముక్తకంఠంతో తీర్మానించారు. మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్, ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మండలంలో అంజన్నకు మద్దతుగా ఉండి గెలిపించుకుంటామని తెలిపారు. గతంలో కంటే అంజయ్యయాదవ్‌కు ఎమ్మెల్యే మంచి మెజారిటీ తీసువస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీశైలంగౌడ్, అంజనేయులు, కృష్ణయ్య, గాదెకాడి కృష్ణయ్య, ఎంపీటీసీ మల్లేష్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, విశ్వనాథం, వెంకన్నయాదవ్, రమేష్‌యాదవ్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు

వార్డుల్లో విస్తృత ప్రచారం



ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 20 : తెలంగాణ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకూ చేరుతున్నాయని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని 23,24,25వ వార్డుల్లో కౌన్సిలర్లు, నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్న గెలుపునకు కృషి చేస్తామని ప్రజల నుంచి మద్దతు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ విశ్వం, ఎంపీటీసీ రామకృష్ణ, కౌన్సిలర్లు నందీశ్వర్, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, నర్సింహులు, నాయకులు యుగేందర్, భిక్షపతి, రాఘవేందర్, చెన్నయ్య, సుధాకర్, రమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికల జోరు

గులాబీ కండువా కప్పుకున్న గిరాయికుంట కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న గిరాయికుంట కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 20 : ఫరూఖ్‌నగర్ మండలంలోని గిరాయికుంట తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి గులాబీ కండువాలను కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వెంకటేశ్, శివ, రమేశ్, సంతోశ్, కిష్టన్, విష్ణు, శ్రీను, మోహన్, వెంకటేశ్, చందు, మురళీ, వెంకటేశ్, రాములు, యాదయ్యలు ఉన్నారు.

కుసుమ సాగుతో లాభాలు

రైతులకు కుసుమ విత్తనాలను పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కొత్తూరు, అక్టోబర్ 21 : యాసంగిలో కుసుమ సాగుతో లాభాలు గడించవచ్చని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు అన్నారు. కొత్తూరు మండలంలోని దత్తత గ్రామం మల్లాపూర్‌లో రైతుల పంట పొలాలను శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు. రైతులకు కుసుమ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో రైతులు కుసుమ పంటను సాగు చేస్తే లాభాలు గడించవచ్చన్నారు. వర్షపాతం లేకున్నా పంట పండుతుందని చెప్పారు. కేవలం తేమ ద్వారా కుసుమ పండించవచ్చన్నారు. అంతే కాకుండా వరి పంటలో పాము పొడ తెగులు తాము గమనించామని వివరించారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే ఈ తెగులును నివారించవచ్చన్నారు. వారి వెంట అసోసియేట్ డీన్ నరేందర్‌రెడ్డి, వరి ప్రధాన శాస్త్రవేత్త కృష్ణ, దత్తత గ్రామ సభ్యులు రమేశ్, పరమేశ్వరి, రైతులు ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

గీత (ఫైల్)

మొయినాబాద్, అక్టోబర్ 20 : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై దవాఖానలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన గేడం మార్క్సన్, అతడి భార్య గీత (24) ఇద్దరు ఈ నెల 17వ తేదీన మోటర్ సైకిల్‌పై హిమాయత్‌నగర్ నుంచి చిలుకూరు గ్రామానికి రాత్రి సమయంలో వెళుతున్నారు. అదే సమయంలో అబ్కారి శాఖలో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఓ వ్యక్తి మద్యం మత్తులో ఉండి కారు తోలుతున్నాడు. చిలుకూరు గ్రామ సమీపంలో ఉన్న చిన్న చెరువు కట్ట మీదకి రాగానే కారును రాంగ్ రూట్‌లో నడుపుతూ ఎదరుగా వచ్చిన బైక్‌ను ఢీకొట్టాడు, దీంతో మార్క్సన్ రెండు కాళ్లు విరగడంతో పాటు గీతకు కాలు విరగడంతో పాటు తలకు బలమైన దెబ్బతగిలింది. వారిద్దరిని నగరంలోని ప్రైవేట్ దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు. మూడు రోజుల పాటు అక్కడ చికిత్స పొందుతున్న గీత శుక్రవారం ఉదయం మృతి చెందింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. హెడ్‌కానిస్టేబుల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 20 : ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. గడపగడపకూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధిని సాధించాలంటే.. కారు గుర్తుకు ఓటేయాలని తెలిపారు. గ్రామాల్లో తిరుగుతున్న బీఆర్ఎస్ ప్రచార రథాలకు గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

చేవెళ్ల ఎన్నికల అధికారి, ఆర్డీవో సాయిరాం

చేవెళ్లటౌన్, అక్టోబర్ 20 : ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు కృషి చేయాలని చేవెళ్ల ఎన్నికల అధికారి, ఆర్డీవో సాయిరాం అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంప్ ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో ఆయా మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.